పత్రికాప్రకటన కాకినాడ, 26.7.2018

జిల్లాలో ఖరీఫ్ సాగు చేపట్టిన రైతులందరి పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజనా ద్వారా భీమా బధ్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు.

గురువారం రాత్రి కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా వ్యవసాయ శాఖ, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో సమావేశం నిర్వహించి పియంఎఫ్‌బివై పథకం క్రింద జిల్లా రైతుల 2018-19 ఖరీఫ్ సీజన్ పంటలకు భీమా కల్పనపై ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోతున్న రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఖరీఫ్ 2016 నుండి నూతన పంటల భీమా పథకాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా పేరున అమలౌతున్న ఈ పథకం రైతులు ఖరీఫ్, రబీ సీజన్లలో సాగుచేసే ఆహార, నూనెగింజలు, వార్షిక వాణిజ్య, ఉద్యానపంటలకు గ్రామం యూనిట్‌గా భీమా బధ్రత కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. పంట విత్తిన నాటి నుండి కోతల తర్వాత 14 రోజుల వరకూ ప్రతి స్థాయిలోను ప్రతికూల పరిస్థితుల వల్ల ఎదురైయ్యే నష్టాల నుండిరైతులను ఆదుకోవడం ఈ నూతన భీమా పథకం విశిష్టతన్నారు. ఆహార, నూనె గింజల పంటల భీమా కొరకు ప్రీమియంలో అతి స్వల్ప మొత్తంగా రైతులు ఖరీఫ్‌లో 2 శాతం, రబీలో 1.5 శాతం మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని, మిగిలిన ప్రీమియం మొత్తాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమంగా భరిస్తాయని తెలిపారు. అలాగే వార్షిక వాణిజ్య, ఉద్యానవన పంటలకు ఖరీఫ్, రబీలలో 5 శాతం మాత్రమే చెల్లించాలన్నారు. ఈ ఖరీఫ్ సీజనులో వరి పంటల బీమా కొరకు ఆగస్టు 28వ తేదీ లోపున, జొన్న, ప్రత్తి, చెరుకు పంటల బీమా జూలై 31వ తేదీలోపున ప్రీమియం చెల్లించాల్సి ఉందని జిల్లాలోని రైతులు ఈ అంశాన్ని గమనించి గడువులోపు ప్రీమియం చెల్లించాలని ఆయన కోరారు. పంటరుణాలు తీసుకుంటున్న రైతులందరి ఈ పథకం క్రింద బ్యాంకులు తప్పని సరిగా బీమా చేస్తాయన్నారు. రుణాలు పొందని రైతులు ఈ పథకం రక్షణ పొందేందుకు ప్రతిపాదనల ఫారంతో ప్రీమియం డిడిని జత పరచి భీమా కంపెనీకి పంపాల్సి ఉంటుందని, ఇందుకు అవసరమైన అవగాహన, సహకారం రైతులుకు అందించాలని వ్యవసాయ, బీమా కంపెనీ అధికారులకు ఆయన సూచించారు. ప్రస్తుత ఖరీఫ్‌లో జిల్లాలో కౌలురైతులతో సహా పంటల సాగు చేపట్టిన రైతులు నూరు శాతం పిఎంఎఫ్‌బివై పథకం క్రింద బీమా పొందేలా ఆధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పథకం అమలు నిశిత పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అధికారులతో ప్రత్యేక మోనిటరింగ్ కమిటీ, రైతు, బీమా కంపెనీ ప్రతినిధులతో కలిపి ప్రత్యేక జాయింట్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ కలక్టర్ ద్యానచంద్ర, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్‌విఎస్ఎస్ లక్ష్మి, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.ఎస్.వి.ప్రసాద్, డిడిలు, ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)